


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం 17 అక్టోబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08


## కొప్పర్తి విస్తరణలో

# కీలక అడుగు!




కడప బ్యూరో - మేజర్‌న్యూస్

- కొప్పర్తి పారిశ్రామిక వాడ విస్తరణ పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన
- పాపాగ్ని నదిపై బ్రిడ్జి ప్రారంభం
- రూ.286 కోట్లతో కడప-నెల్లూరు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్తాపన

విశాఖ - చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్ అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. భారత ప్రధాని నరేంద్రమోదీ కొప్పర్తి విస్తరణ అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. రూ.2,130 కోట్లతో చేపడుతున్న ఈ పనులు జిల్లా పారిశ్రామికాభివృద్ధికి ఎంతో కీలకం.

రాష్ట్రంలోని కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక వాడలను వేగంగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. ఇప్పటికే కొప్పర్తికి కేంద్రం రూ.2,130 కోట్లను మంజూరు చేసింది. పనులు జరుగుతున్నాయి. కొప్పర్తిపై పలు జాతీయ, అంతర్జాతీయ మిగతా 2పేజీలో

● అసమ్మతి గళం



# మీరే దిక్కు!

## నో.. జోక్యం చేసుకోను!

- పుత్తాను కలిసిన కడప మైనార్టీ నేతలు
- తమకు పార్టీలో గుర్తింపు ఇవ్వడం లేదని ఫిర్యాదు
- అధినేత బాబు దృష్టికి తీసుకెళ్ళాలని వినతి
- పక్క నియోజక వర్గాల్లో జోక్యం చేసుకోనని స్పష్టం చేసిన పుత్తా
- అధిష్టానం పెద్దలతో మాట్లాడే అవకాశం కల్పించాలని కోరిన ముస్లిం నాయకులు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

కడప టీడీపీలో ఏం జరుగుతోందో అంతుచిక్కడం లేదు. ఎమ్మెల్యే మాధవీరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి(వాసు)పై అసమ్మతి గొంతు రోజురోజుకు పెరుగుతోంది. నిన్నటికినిన్న పాతకడప కృష్ణారెడ్డి నాయకత్వంలో కడపకు చెందిన పలువురు ద్వితీయ శ్రేణి నాయకులు ఎమ్మెల్యేను విభేదించి కమలాపురం ఇంఛార్జి, ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తానరసింహారెడ్డిని కలిసి తమ ఇబ్బందులు వ్యక్తపరచగా.. తాజాగా కడప పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు వారి బాటలోనే పుత్తాను ఆశ్రయించారు. పార్టీ కోసం పని చేసిన తమను ఎమ్మెల్యే నిర్లక్ష్యం చేసి వైసీపీ నుంచి వచ్చిన వారికి పెద్దపీఠ వేస్తున్నారని మొరపెట్టుకున్నారు. అయితే పుత్తా నరసింహారెడ్డి హుందాగా వ్యవహరిస్తూ పక్క నియోజక వర్గాల్లో తాము జోక్యం చేసుకోకూడదని.. పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పని చేయలేనని స్పష్టం చేశారు. దీంతో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. కడప టీడీపీలో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డాయి. 2లో

తాను మరొకరి నియోజక వర్గంలో జోక్యం చేసుకోనని స్పష్టం చేశారు. ఇది పార్టీ సిద్ధాంతం. ఆ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పని చేయలేనని తెలిపారు. కడప సమస్యలపైన కమిటీ వేశారు. ఆ కమిటీ ముందు మీ సమస్యలు చెప్పి పరిష్కారం చేసుకోండి..

## ప్రైవేటు హాస్పిటల్స్ రిజిస్ట్రేషన్..

# తప్పనిసరి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు



కడప టౌన్, మేజర్‌న్యూస్ : ప్రైవేటు హాస్పిటల్స్ తప్పక రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అనుమతులు లేకుండా ప్రైవేటు హాస్పిటల్స్ నడపకూడదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు.గురువారం కడప పట్టణంలోని కృష్ణ డెంటల్, మిగతా 2పేజీలో

## పేదలకు వైద్య విద్యను దూరం చేయడమే

# ప్రభుత్వ లక్ష్యం

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపీ నిరంతర పోరాటం

జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

5లో



## బ్రౌన్ గ్రంథాలయం వేదికగా

# సాహిత్య సేవలందిస్తాం

... వార్త 8వ పేజీలో

## విద్యార్థిని కొట్టిన ఉపాధ్యాయుడిని

# సస్పెండ్ చేయాలి

6లో



## తాళ్లమాపురంలో ఆర్టీడి ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వైవి యూనివర్సిటీ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని గురువారం తాళ్ళమాపురం గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ఎం కొండారెడ్డి పాల్గొని ప్రారంభ ఉపన్యాసం గావిస్తూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవరచు కోవాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ ఎల్ తరుణేంద్ర శేఖర్, ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు గ్రామంలో ఏడు రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలతో సాగుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ వారి సేవలు అందిస్తారని, మొదటి రోజు సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహించామని వివరించారు. స్థానిక జడ్పీ స్కూల్ హెడ్మాస్టర్ విజయ్ కుమారి, తెలుగు ఉపాధ్యాయులు అంకాల్ కొండయ్య ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్‌కు సేవా దృక్పథాన్ని దాని ప్రాముఖ్యతను తెలియజేశారు. గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ విజయ రాజు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి అధ్యాపకులు అధ్యాపకేతర బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొని గ్రామంలోని జడ్పీ జడ్పీ హైస్కూల్లో పిచ్చి మొక్కలను చెత్తాచెదారాన్ని తొలగించి పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రైవేటు హాస్పిటల్స్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)



శ్రీ సాయి నర్సింగ్ హెూమ్, శ్వేతా హాస్పిటల్, ఇమేజింగ్ డయాగ్నొస్టిక్ సెంటర్,శ్రీజ రెయిన్బో చిల్డ్రన్ హాస్పిటల్, తులసమ్మ హాస్పిటల్, పల్లా హాస్పిటల్,దీపక్ డెంటల్, శ్రీ గణేష్ చెస్ట్ క్లినిక్, రవితేజ డయాగ్నొస్టిక్ సెంటర్స్ అయిన ప్రైవేటు ఆస్పత్రులను స్కానింగ్ సెంటర్లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తనిఖీ నిర్వహించడం జరిగినది. హాస్పిటల్స్ నందు ధరల పట్టికను ప్రదర్శించ వలయునని,హాస్పిటల్ లో ప్రజలకు మీరిచ్చే వైద్య సేవ ల పై వారికి వివరించాలని, రుసుము చెల్లించిన వారికి రసీదు ఇవ్వవలయునని, ఓ.పి, ఐ.పి మొదలగు రికార్డ్స్ మెయింటెనెన్స్ చేయాలని, ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండాచూసుకోవలయునని తెలిపారు.స్కానింగ్ సెంటర్లలో, స్కానింగ్ నిర్వహించిన ప్రతి వారి యెక్క సమాచారమును ఫామ్ ఎఫ్ ద్వారా ఆన్ లైన్ లో అప్లోడ్ చయవలయునుని,లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై సమాచారం అందినచో పిసి అండ్ పిఎన్డీటి యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రవేట్ ఆసుపత్రులు,క్లినిక్ లు మరియు ల్యాబ్ లు తప్పక రిజిస్ట్రేషన్ చేసుకోవలెనని, అనుమతులు లేకుండా ప్రైవేటు హాస్పిటల్స్ నడపకూడదని డాక్టర్ నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖాజా ఎపిడమాలజిస్ట్, కుమారి, డిప్యూటీ. హెచ్. ఇ.ఒ. పాల్గొన్నారు.

# మీరే దిక్కు..! నో..జోక్యం చేసుకోను!!

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే మాధవీరెడ్డి, ఆమె భర్త టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి(వాసు)ను ఇటీవల కొంతమంది ఉద్దేశ్యపూర్వకంగా వ్యతిరేకిస్తున్నారు. వారి నిర్ణయాలను విమర్శిస్తూ రోడ్లెక్కుతున్నారు. సీనియర్ల పేరుతో రాద్ధాంతం చేస్తున్నారు. పార్టీ కోసం పని చేసినవారిని కాదని వైసీపీ నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని యాగీ చేస్తున్నారు. ఇందులో వాస్తవం ఎంత అనేది పక్కన పెడితే కొద్ది రోజుల క్రితం పాతకడపకు చెందిన సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి నాయకత్వంలో కొంతమంది నేతలు ఎమ్మెల్యేను, వాసును తీరును బహిరంగంగా వ్యతిరేకించారు. నేరుగా కమలాపురం వెళ్ళి పుత్తా నరసింహారెడ్డిని కలసి కడప నియోజక వర్గంలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలు వివరించారు. తమకు అండగా నిలవాలని కోరారు. అయితే పుత్తా వారి వినతిని సున్నితంగా తిరస్కరించారు. తాను పార్టీ సిద్దాలకు కట్టుబడి ఉంటానని, ఒకరి నియోజక వర్గంలో మరొకరు జోక్యం చేసుకోవడం భావ్యం కాదని స్పష్టం చేశారు. అవసరం అయితే పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, పార్టీ నష్టపోకుండా ఉండేందుకు పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారాలోకేష్‌లతో మీరు కలిసేందుకు అవకాశం ఇప్పించగలనని తెలిపారు. మీ ఇబ్బందులు ఎవైనా వారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆ వివాదం సద్దుమణిగిందని భావించే లోపే గురువారం కడపకు చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు వారి బాటలోనే నడిచారు. కమలాపురం వెళ్ళి పుత్తా నరసింహారెడ్డిని కలిసి తమకు పార్టీలో జరుగుతున్న అవమానం, ఇబ్బందులను ఆయన దృష్టికి తెచ్చారు. కడపకు చెందిన మైనార్టీ టీడీపీ సీనియర్ నాయకుడు, 36వ డివిజన్ మాజీ ఇంచార్జ్ ఆధ్వర్యంలో నగరంలోని 31, 32, 35, 36, 37, 38, 39 డివిజన్‌ల ఇంచార్జులు ఆశ్రఫ్ అలికాన్, రఫిక్ అలికాన్, షా మహమ్మద్, షేక్ వాహిర్, ఇబ్రహీం, ఏజాక్ అహమ్మద్‌లతో పాటు పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీ ప్రజలు పుత్తాను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కడపలో ముస్లిం టీడీపీ సీనియర్ నాయకులము అనే గౌరవం మాకు లేదు. ఎలక్షన్ ముందు చెప్పిన మాటలకూ - ఎలక్షన్స్ అయిపోయిన తరువాత జరిగే పరిణామాలు వేరుగా ఉన్నాయని మైనార్టీ నాయకులు పుత్తాకు వివరించారు. వైసీపీ పార్టీ నుంచి వలసలు వచ్చిన నేతలకు, కార్పొరేటర్లకు పెద్ద పీట వేశారని ఆరోపించారు. మాకు కనీస మాట కూడా చెప్పకుండా కడప నగర అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, నగర కమిటీ నియమించారని తెలిపారు. అందులో ముస్లింలకు సరైన ప్రాధాన్యత లేదని ఫిర్యాదు చేశారు. తాము సుధీర్ఘకాలంగా తెలుగుదేశం పార్టీనే నమ్ముకుని పని చేస్తున్నామని, కానీ తమకు విలువ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మీరు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కావడంతో మా బాధలు మీకు చెప్పుకుంటున్నాము. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు ఇక్కడి పరిస్థితులు వివరించి మాకు వారి అపాయన్మెంట్ ఇప్పించండి మైనార్టీ నాయకులు మొరపెట్టుకున్నారు.

**జోక్యం చేసుకోను.. :పుత్తా నరసింహారెడ్డి**

అయితే పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. తాను మరొకరి నియోజక వర్గంలో జోక్యం చేసుకోనని స్పష్టం చేశారు. ఇది పార్టీ సిద్ధాంతం. ఆ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పని చేయలేనని తెలిపారు. మీరు కోరుతున్నట్లు మీ సమస్యను అధినేతకు వివరించి అధిష్టానం పెద్దలతో మీరు మాట్లాడేందుకు వీలైతే అవకాశం కల్పిస్తానని చెప్పారు. కడప సమస్యలపైన మంత్రి నారా లోకేష్ కమిటీ వేశారు. త్వరలో ఆ కమిటీ ముందు మీ సమస్యలు చెప్పి.. పరిష్కారం చేసుకోండి అని వివరించారు. ఏదిఏమైనప్పటికీ కడపలో అసమ్మతి గళం స్మృతి పెంచుతోంది. రోజుకొకు కమలాపురం వెళ్ళి పుత్తా నరసింహారెడ్డిని కలవడం, ఇక్కడి పరిస్థితులు, ఇబ్బందులు ఆయన దృష్టికి తెస్తుండటంతో పార్టీలో చర్చ మొదలైంది.

# కొప్పర్తిలో కీలక అడుగు!

(మొదటి పేజీ తరువాయి)

సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఓర్వకల్లు, పాముూరుతో కలిపి రూ.7,949 కోట్లతో ఏపీఐఐసీ ద్వారా కొప్పర్తి పారిశ్రామికవాడను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. దీనికోసం హడ్కో, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ల నుంచి రూ.7,500 కోట్ల రుణం తీసుకోవాలని నిర్ణయించింది. ప్రభుత్వ ప్రతిపాదనకు హడ్కో అంగీకరించి రూ.5వేల కోట్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు సమాచారం. ప్రధానంగా విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌కు అనుసంధానంగా ఉన్న కొప్పర్తి పారిశ్రామిక పార్కును సుమారు 5 వేల ఎకరాల్లో కేంద్ర భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తోంది. ఇందులో 3,157 ఎకరాల్లోని ఉత్తర బ్లాక్‌ను ఏపీఐఐసీ ద్వారా రూ.2,894.94 కోట్లతో అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కొంత భాగాన్ని జాతీయ పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి పథకం, గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీల అభివృద్ధి పథకం కింద కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తోంది. కేంద్ర నిధులతో ఒక్కో దాన్ని రూ. వెయ్యి కోట్లతో అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ఈ పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తి చేసేందుకు కనీసం రెండేళ్లు పట్టే అవకాశం ఉంటుంది. కొప్పర్తిపై పలు అంతర్జాతీయ సంస్థలు అసక్తి చూపుతున్నాయి. ఇటీవలే ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రానిక్స్, ఐటీ ఉత్పత్తుల తయారీ సంస్థ టెక్నోడోమ్ సంస్థ రూ.121 కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 300 మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది. ఏటా 10 లక్షల టీవీలు, 10 లక్షల ఎల్ఈడి మానిటర్లు తయారు చేయడమే కాకుండా.. భవిష్యత్తులో ఫ్రిజ్‌లు, ఏసీలు, ఇతర గృహోపకరణాలను ఉత్పత్తి చేసేందుకు రూ.55 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్ నార్త్ బ్లాక్ లో ప్రముఖ రెడీమేడ్ దుస్తుల తయారీ కంపెనీ టెక్స్‌నా మాన్యుఫాక్చరింగ్ నూతన యూనిట్‌ను ప్రారంభించింది. రూ.50 కోట్ల పెట్టుబడితో 2,100 మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది. ఈ దృష్ట్యా ఏపీ ఐఐసీ ద్వారా కొంత విస్తీర్ణాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**శంకుస్థాపనల్లో కొప్పర్తే కీలకం...**

ఈ నేపథ్యంలో కొప్పర్తి అభివృద్ధి పనులను గురువారం ప్రధాని నరేంద్ర మోదీ కర్నూలు నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కర్నూలు పర్యటనలో ప్రధాని రూ.13,430 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేయనున్నారు. వీటిలో రూ.9,449 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, రూ.1,704 కోట్ల ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, రూ.2,276 కోట్ల విలువైన పనులను జాతికి అంకితం చేయశారు. ఈ మొత్తం పనుల్లో రూ.4,920 కోట్లతో ఓర్వకల్లు-కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ పనుల శంకుస్థాపనే కీలకం. అదేవిధంగా జిల్లాకు సంబంధించి పాపాగ్ని నదిపై నిర్మించిన వంతెనను ప్రారంభించారు. రూ.286 కోట్లతో కడప-నెల్లూరు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్తాపన చేశారు. రేణిగుంట-కడప-మదనపల్లె రహదారి, కడప-నెల్లూరు-చునియంపల్లి రోడ్డు పనులకు కూడా ప్రధాని శ్రీకారం చుట్టారు.

## వెలుగు కార్యాలయంలో బాలికల రక్షణ, సి. పి. ఆర్. ప్రదర్శన, పి.సి. పి. యన్. డి. టి చట్టంపై అవగాహన శిబిరం

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలం వెలుగు కార్యాలయంలో గురువారం ఓ విశేషమైన అవగాహన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. "బాలికలను రక్షించండి", 'పి. సి. పి. యన్. డి. టి.చట్టం' మరియు 'కార్డియో పల్మనరీ రీసస్సిటేషన్ వంటి ముఖ్యమైన అంశాలపై నిర్వహించిన ఈ శిక్షణ శిబిరం ఏ.పి.ఎం.వెంకట రమణ రాజు నాయకత్వంలో ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు జయరత్నమ్మ, జనార్ధన్ బాబు మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రవంతి లక్ష్మి ముఖ్యపాత్ర వహించారు.ఈ సందర్భంగా జయరత్నమ్మ "బాలికను రక్షించండి" అనే అంశంపై స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. బాలికల భద్రత, విద్య, వారి హక్కులు, సమాజంలో వారి స్థానం గురించి విలువైన సూచనలు చేశారు. మహిళలపై జరుగుతున్న వివక్షను అరికట్టే దిశగా ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలన్నారు. జనార్ధన్ బాబు మాట్లాడుతూ 'గర్భస్థ శిశుల లింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి సవివరంగా వివరించారు. ఈ చట్టం ప్రాముఖ్యత, చట్టం ప్రకారం పాటించాల్సిన నిబంధనలు, లింగ వివక్ష రద్దు, జనాభా సమతుల్యత వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.శ్రవంతి లక్ష్మి కార్డియో పల్మనరీ రీసస్సిటేషన్ పై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక వైద్య సహాయంగా సి. పి. ఆర్.ఎలా చేయాలో ప్రాక్టికల్ గా చూపిస్తూ, పాల్గొన్న వారికి స్పష్టమైన అవగాహన అందించారు.ఈ శిబిరం వెలుగు వి.ఓ.లకు ఒక విలువైన అవగాహన వేదికగా నిలిచింది. ఇందులో పాల్గొన్న ప్రతిఒక్కరూ తమ సామాజిక బాధ్యతను గుర్తించుకుని, సమాజంలో శ్రేయస్సు కోసం కృషి చేయాలని ఏ.పి.ఎం. వెంకట రమణ రాజు ఆకాంక్షించారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన

**సంతకాల కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి విభాగం నాయకులు**



**పులివెందుల, మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్సార్సీపి చేపట్టినటువంటి కోటి సంతకాల సేకరణలో పులివెందుల విద్యార్థి విభాగ నాయకులు తమ వంతు పాత్ర పోషించారు. ఈ సందర్భంగా విద్యార్థి విభాగ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు మెడికల్ విద్యను మెరుగైన వైద్యాన్ని అందించేందుకు మాజీ సీఎం వైఎస్ జగన్ చేసిన ప్రయత్నాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలోని ఐదు మెడికల్ కాలేజీలను పూర్తిచేసి తరగతులను కూడా ప్రారంభించామని, మరో రెండు కాలేజీల నిర్మాణం గత ఏడాది పూర్తయిందని, ప్రభుత్వ రంగంలో నిర్వహించాల్సిన కాలేజీలను ప్రైవేటు వారికి అప్పగించడం పట్ల పేద వైద్య నష్టపోతున్నారని దీనిని పరిగణలోనికి తీసుకొని చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం మార్గ నిర్దేశం చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు రామ్ లక్ష్మణ్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, నాని, ఇతర వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బద్వేలు లో సూపర్ జీఎస్టీ పై ఆర్టీవో అధికారుల అవగాహన బైక్ ర్యాలీ

**ర్యాలీని ప్రారంభించిన యంవిఐ శేఖర్‌రావు, బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప**



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ కార్యక్రమంలో భాగంగా గురువారం బద్వేలులో సూపర్ జీఎస్టీ పై అధికారుల అవగాహన బైక్ ర్యాలీ...! సిద్దవటం రోడ్డులోని ఆర్టీవో కార్యాలయం వద్ద నుండి ప్రధాన రహదారుల వెంబడి బైక్ కొనసాగిన ర్యాలీ నిర్వహించారు అనంతరం సూపర్ జీఎస్టీ వల్ల కలిగే లాభాలను వాహనదారులకు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసిటీవో విజయలక్ష్మి, డిసిటిఓ, శ్రీనివాసులు, ప్రవీణ్ కుమార్, పట్టణంలోని డ్రైవింగ్ స్కూల్, బైక్ షోరూం షోరూంల యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు. రెవెన్యూ, సచివాలయ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూటమి ప్రభత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ మంగళవారం నుండి ప్రారంభమైన విషయం విధితమే. ఈ నేపథ్యంలో 3వ రోజు గురువారం వైసీపీయువజన విభాగం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ స్థానిక శివాలయం సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో నిర్వహించారు. ప్రజలు స్వచ్చందంగా వచ్చి మెడికల్ కాలేజీ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రొద్దుటూరు యువజన విభాగం అధ్యక్షులు ద్వార్షల గురునాథ్ రెడ్డి, కడప జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు మోడెమ్ సందీప్, సోషల్ మీడియా విభాగం కడప జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ మద్దు సురేష్, బాలాజీ నివాస్, పలువురు యువజన విభాగం సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖాధికారులు అక్రమ ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించాలి

**తొలగించచన పక్షన న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం - అధికార పార్టీ వారికి ఒక న్యాయం, మాకు ఒక న్యాయమా?**


**వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ రెడ్డి.**

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** కడప జిల్లా పోరుమామిళ్ల మండల విధ్యుత్ శాఖ ఏఈఈ మూడు రోజుల్లో విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు తొలగించాలని, నా విద్యుత్ ట్రాన్స్ పార్మర్ స్తంభానికి నోటీసును అంటించారని, తనకున్న సర్వీసు నెంబర్ 26331130003372ను సర్వే నెంబరు1193లో ఉన్న ట్రాన్స్ పార్మర్ సర్వే నెంబర్ 1194 ఉందని నోటీసులు ఇచ్చి తొలగించేందుకు పూనుకున్నారని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేసి, అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నేను ఒక్కడినేనా అక్రమంగా ట్రాన్స్‌పార్మర్ బిగించి ఉన్నది ఎంతో మంది అక్రమంగా పొందిన వాటిని తొలగించే దైర్యం ఎందుకు చేయలేక పోతున్నారని ఆయన అధికారులను ప్రశ్నించారు.అయితే రంగసముద్రం గ్రామ పంచాయతి పరిధిలో శ్రీ మద్దిమాను గురప్పస్వామి ఆలయ సమీపంలోని సగిలేరునది ఒడ్డు వెంబడి 40 ట్రాన్స్ పార్మర్లు ఎలాంటి సర్వీసులు పొందకుండా భూమికి మూడు అడుగుల ఎత్తులో ట్రాన్స్ పార్మర్లు ఏర్పాటు చేశారని, విధ్యుత్ తీగలు భూమిపైనే కనిపిస్తూ ఉన్నాయన్నారు. సగిలేరు నదికీ నీరు వరద రూపంలో వస్తే విధ్యుత్ తీగలు అందులో మునిగి పోతే విధ్యుత్ అందులో సరపరా జరిగి వేలమంది ప్రాణాలు గాల్లో కలిసి పోయే ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ అవి మాత్రం మీకు కనిపించడం లేదా అని సూటిగా ప్రశ్నించారు. ప్రత్యక్షంగా సగిలేరు నది వెంట దాదాపు 40 కి పైగా విధ్యుత్ ట్రాన్స్ పార్మర్లు ఉండేది అందరికి ప్రమాదకరంగా కనిపిస్తుంటే మీరు ఏనాడైన ఒక్క నోటీసు ఇచ్చారా ? అక్కడికి వెళ్లి పరిశీలించారా.. ?



వాటిని తొలగించే దైర్యం చేశారా..? అధికార పార్టి నాయకుల బెదిరింపులు, ఒత్తిడికి వెళ్ళే దైర్యం చేయడం లేదా ? ఇటీవల కాలంలో సగిలేరు సమీపంలోని ట్రాన్స్ పార్మర్ల విధ్యుత్ తీగలు తగిలి అనేక పశువులు మృత్యువాత పడిన విషయం తమరికి తెలియదా ? అధికార పార్టీకి చెందిన వారి విధ్యుత్ ట్రాన్స్ పార్మర్లు కావడంతో పంచాయతి చేసి ఏమి తెలియనట్లు వ్యవహరించడం మీకు తగునా అని అన్నారు.సగిలేరు నది ఒడ్డున గుంతపల్లి గ్రామ సమీపంలో ట్రాన్స్ పార్మర్ల తీగలు తగిలి ఇద్దరు వ్యక్తులు చనిపోయిన విషయం మీకు తెలియదా? ప్రమాదకరంగా ఉన్న ఇవేమీ తొలగించకుండ అధికారికంగా సర్వీసు పొందిన నా యొక్క విద్యుత్ ట్రాన్స్ పార్మర్ మాత్రమె మీకు అక్రమంగా కనిపించిందా?లేక తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పిందే విని కుట్ర పూరితంగా తొలగించాలని నిర్ణయం తీస్సుకున్నారా అని విద్యుత్ అధికారులను కోరారు. నాతో పాటు అక్రమంగా ఉన్న 40 ట్రాన్స్ పార్మర్లను తొలగించాలని, లేని పక్షంలో నేను న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని ఆయన పేర్కొన్నారు.

## మెడికల్ కాలేజీ ప్రవేటీకరణపై ప్రజలకు తెలిపి సంతకాలు సేకరించాలి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీ ప్రవేటీకరణపై ప్రజలకు తెలిపి సంతకాలు సేకరించాలని పార్టీ పరిశీలకులు పూల శ్రీనివాస రెడ్డి తెలిపారు. మండలానికి సంబందించిన కొత్తపల్లె, సోములవారిపల్లె, దొరసానిపల్లె, గోపవరం పంచాయితీ నాయకులతో గురువారం దొరసాని పల్లెలోని మాజీ ఎమ్మెల్యే, వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి నివాసంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ప్రొద్దుటూరు నియోజకవర్గానికి నూతనంగా నియమింపబడ్డ పార్టీ పరిశీలకులు పూల శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణను వ్యతిరేకస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని, మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే, పేద, మధ్య తరగతి పిల్లలు ఉన్నత విద్యకు దూరం అవుతారన్న విషయాన్ని ప్రతీ ఇంటికీ తెలిసేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్, మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి, వై.యస్.ఆర్.సి.పి కడప జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, వై.యస్.ఆర్.సి.పి నాయకులు పాల్గొన్నారు.

## సిర్రాజు పల్లె ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన-జిల్లా టాస్క్ ఫోర్స్ టీం



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని సిర్రాజు పల్లె గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా టాస్క్ ఫోర్స్ టీం (డిటిఎఫ్‌టి) బృందం సందర్శించింది. ఈ సందర్భంగా బృందంలోని జిల్లా స్టాటికల్ అధికారి రమేష్ రెడ్డి ఎన్ఆర్హెచ్ఎం మేనేజర్ నారాయణ ఆరోగ్య కేంద్రంలోని పరీక్షలను పరిశీలించారు. గర్భవతులకు రక్తహీనత పరీక్షలు వ్యాధి నిరోధక టీకాలు సలహాలు మరియు ప్రసవం తర్వాత వచ్చే జనని సురక్ష యోజన ప్రధానమంత్రి మాతృత్వ వందనం లబ్ధిదారులు పొందుతున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. గర్భవతులకు అంగన్వాడి ద్వారా ఇచ్చే పోషక ఆహారాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపిహెచ్ఎన్ఓ లతా, ఎంఐఎస్ టెక్నికల్ అధికారి రాజశేఖర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి నాగముని రెడ్డి కమ్యూనిటీ హెల్త్ అధికారి పార్వతమ్మ , హెల్త్ సూపర్వైజర్స్ రవి, సుభద్రతో పాటు ఆరోగ్య, ఆశ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్యను పెంచేలా తల్లిదండ్రులకు అవగాహన



**కాశినాయన మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల శాతాన్ని పెంచే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి .నాగేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన విద్యా వ్యవస్థ పై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పాఠశాలలో 1వతరగతి నుండి 5వ తరగతి వరకు ఉపాధ్యాయులు చాలా కష్టపడి వారికి మంచి విద్యాబుద్ధులు నేర్పి, రానున్న భావిభారత సమాజానికి ఉపయోగపడే విద్యార్థులుగా తీర్చి దిద్దుతున్నారు. అయితే ప్రస్తుతం విద్యా వ్యవస్థ లో మార్పు వచ్చింది. ప్రైవేటు స్కూల్ వైపు తల్లిదండ్రులు ముగ్గు చూపడం ఎంతవరకు సమంజసం అని ఆయన బాధను వ్యక్తం చేశారు. 5వ తరగతి అయిపోయిన వెంటనే ఆరో తరగతికి స్థానిక హైస్కూల్ కు మీ పిల్లలను పంపించినట్లయితే వారికి చక్కటి తర్ఫీదు నిచ్చి మంచి మార్కులు వచ్చే విధంగా తీర్చిదిద్దే బాధ్యత మా పైన ఉందని ఆయన అన్నారు. నర్సాపురం హైస్కూల్లో 300 నుండి 450 వరకు విద్యార్థులు విద్య అభ్యసించేందుకు, చక్కటి వాతావరణం, ముఖ్యంగా తరగతి గదులు, కూర్చొని చదువుకునేందుకు డే స్కులు, చక్కటి టాయిలెట్స్, విశాలమైన ఆట స్థలం, ఇలా అన్ని వసతులు ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రానున్న 25 - 26 విద్యా సంవత్సరంలో విద్యార్థులను పాఠశాలలో చేర్పించే విధంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అన్నారు.

## ఓన్ సోర్స్ రెవిన్యూ శిక్షణా కార్యక్రమాలను జయప్రదం చేయాలి

**ఎంపీడీవో మహబూబ్ బీ పిలుపు**



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈ ఏడాది అక్టోబర్ నెల17-18 తేదీలలో ఓన్, సోర్స్, రెవిన్యూ,శిక్షణా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రెండు రోజుల శిక్షణా కార్యక్రమాలను,విజయ వంతంచేయాలని,కలసపాడు మండల అభివృద్ధి అధికారిణి మహబూబ్ బీ పిలుపు ఇచ్చారు. గురువారం ఎంపీడీవో మహబూబ్ బీ మాట్లాడుతూ రెండు రోజుల శిక్షణా కార్యక్రమాలను సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ లు, డిజిటల్ అసిస్టెంట్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ప్రతిష్టాత్మకంగా జరగనున్న శిక్షణా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని ఎంపీడీవో మహబూబ్ బీ పిలుపు ఇచ్చారు.

# ప్రపంచ ఆహార దినోత్సవం” కార్యక్రమం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోనున్న ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో “ప్రపంచ ఆహార దినోత్సవం” కార్యక్రమం 16 అక్టోబర్ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెంగుళూరు గ్లోబల్ గ్రీన్ కంపెనీ కి చెందిన డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్రమోహన్, విశిష్ట అతిథులుగా ప్రొద్దుటూరు శ్రీనిధి డైరీ కి చెందిన క్వాలిటీ డిపార్ట్మెంట్ హెడ్ జె. చంద్రశేఖర్ మరియు పులివెందుల వ్యవసాయ కళాశాల ఇంచార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్. లక్ష్మీపతి విచ్చేశారు. ఈ కార్యక్రమం పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో కూడా పోషకాహార లోపం మరియు ఊబకాయం వంటి సమస్యలతో జనాలు ఉన్నారని తెలిపి, ఇటువంటి సమస్యలను అధిగమించడానికి ప్రతి ఒక్కరూ రోజు సమతుల్య ఆహారం తీసుకోవాలని చెప్పారు. పోషకాహారం తీసుకోవడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆహార వృథా అరికట్టాలని సూచించారు. “మెరుగైన ఆహార ఉత్పత్తులను తయారు చేయడం, మెరుగైన పౌష్టికాహారం అందించడం తద్వారా మెరుగైన వాతావరణాన్ని సృష్టించి మెరుగైన జీవితాన్ని అందించడానికి ఫుడ్ టెక్నాలజిస్టులు ప్రయత్నించాలన్నారు”. ముఖ్య అతిథిగా వచ్చిన డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్రమోహన్ ఆహార భద్రత గురించి వ్యాఖ్యానించారు. విశిష్ట అతిథిలుగా వచ్చిన చంద్రశేఖర్ మరియు డాక్టర్ లక్ష్మీపతి ఆహార పదార్థాలను నిల్వ ఉంచడానికి కొత్త పద్ధతులను కనుగొనాలని, పరిశోధనా దృక్పథంతో ఆలోచించాలని విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఫుడ్ టెక్నాలజీ నాలుగవ సంవత్సర విద్యార్థులు తమ ఎక్స్పీరియన్షియల్ లెర్నింగ్ ప్రోగ్రామ్ లో తయారు చేసిన వివిధ ఆహార




ఉత్పత్తుల ప్రదర్శన చేశారు. పసుపు, కారం, ఉప్పు, మిరియాలు, కాఫీ పౌడర్, వంటనూనె, పాలు, పెరుగు, పనీర్ వంటి ఆహార పదార్థాలలో కల్తీని అతి సులువుగా కనుగొనే పద్ధతులను ఫుడ్ టెక్నాలజీ మూడవ సంవత్సర విద్యార్థినులు స్వయంగా ప్రదర్శన చేసి వచ్చిన అతిథులకు చూపించారు. ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాహిత్య పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల అసోసియేట్ డీన్ మరియు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం చివరిలో గత నెల ఎన్.ఎస్.ఎస్ వ్యవస్థాపక దినోత్సవంలో రక్తదానం చేసిన విద్యార్థులకు కళాశాల అసోసియేట్ డీన్ మరియు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డా. ఎమ్. మాధవ, స్టూడెంట్ యాక్టివిటి అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజేష్, ఇంజినీర్ నజ్మా, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ భాషా, బి. మాధవి, డాక్టర్ ప్రదీప్, యన్.వి. సుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి, పీడి. డాక్టర్ రాజశేఖర్, స్నేహిత అమృత హస్తం అధ్యక్షులు రాజు, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్సిసి విద్యార్థులకు “ఏ” సర్టిఫికెట్లు అందజేత




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ఎస్.మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఫిబ్రవరి 24వ తేదీన ప్రొద్దుటూరు మున్సిపల్ హైస్కూల్లో జరిగిన ఎన్సిసి రాత పరీక్షలలో 40మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎన్సీసీ విద్యార్థుల కమాండింగ్ అధికారి ఎన్. సూర్యనారాయణ మూర్తి తెలిపారు.అనంతరం పరీక్షలల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఎన్. సూర్యనారాయణ మూర్తి చేతుల మీదుగా గురువారం మైదుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో “ఏ” సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయినుండి దేశభక్తిని, సేవాభావాన్ని పెంపొందించుకోవాలని, దేశసేవకోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ లలిత్ బాబు, అసోసియేట్ యన్సిసి అధికారి మూడే సురేంద్రనాయక్, పాఠశాల ఇంచార్జ్ హెడ్ మాస్టర్ రాముడు, సీనియర్ ఉపాధ్యాయులు జి. రామ మోహన్, జి.పద్మనాభయ్య, ఏ. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సాయినాధునికి ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీ పంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆల యంలో గురు వారం ని పురస్కరిం చుకొని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయా స్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్ర నామార్చన ప్రత్యేక అలంకరణ మంగళ హారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగాఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగు తోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మహిళను కాపాడిన రైల్వే పోలీసు




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది రైల్వే స్టేషన్ ప్రాంతంలో గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ మహిళను రైల్వే పోలీసు కాపాడారు. వారు తెలిపిన వివరాల మేరకు వేంపల్లి గ్రామానికి చెందిన సుందరి సుమాంజలి కుటుంబ కలహాల కారణంగా మనస్థాపానికి లోనై క్షణికావేశంలో ఆత్మహత్యకు సిద్ధపడి స్థానిక రైల్వే స్టేషన్ లోని రైల్వే ట్రాక్ వద్దకు వచ్చింది. ఆ సమయంలో విధులు నిర్వహిస్తున్న జి ఆర్ పి కానిస్టేబుల్ వీరనారాయణ సమయస్ఫూర్తితో వ్యవహరించి మహిళకు సర్ది చెప్పి ఆమె భర్త మధుసూదన్ పిలిపించి ఇరువురికి కౌన్సిలింగ్ నిర్వహించి పరస్పర అవగాహన కలిగేలా చర్చించారు. అనంతరం ఆమె భర్త మధుసూదన్, పిల్లలతో సురక్షితంగా పంపించారు. ఆ మహిళ ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ ను ఆమె కుటుంబ సభ్యులు స్థానికులు అభినందించారు.

## నేడు ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి రాక

### వల్లూరులో మండల సర్వసభ్య సమావేశం

**వల్లూరు మేజర్‌న్యూస్ :** వల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో నేడు (శుక్రవారం) ఉదయం 10 గంటలకు సాధారణ మండల సర్వసభ్య సమావేశం జరుగనుంది, ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి హాజరవుతారని మండల టీడీపీ అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి తెలిపారు..



## నేడు, రేపు చాపాడు మండలంలో సొంత వనరుల ఆదాయం పైన శిక్షణ కార్యక్రమం

### మండల అధికారి వీరకిషోర్



**చాపాడు మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ప్రజా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి ఆదేశాల మేరకు చాపాడు మండలం, మండల ప్రజా పరిషత్ సభా భవనము నందు 17వ తేదీ మరియు 18వతేది రెండు రోజులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు సొంత వనరుల ఆదాయము పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించబడునని మం డల పరిషత్ అభివృద్ధి అధికారి వీరకిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిది లోని పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు సర్పంచులు తప్పకుండా హాజరు కావలసినదిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరకిషోర్ ఆదేశి ంచారు. కావున చాపాడు మండలం సచివాలయాల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని సర్పంచులకు,సంబంధిత సచివాలయ సిబ్బందికి తెలియపరచి శిక్షణ కార్యక్రమానికి తప్పక హాజరగుటకు చర్యలు తీసు కోవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమానికి హాజరగు సిబ్బంది తమ యొక్క ఆధార్ కార్డు నకలను తప్పకుండా వెంట తీసుకుని రావలసినదిగా తెలియపరిచారు.

## కూటమి కుట్రలు తిప్పికొట్టేలా పులివెందులలో కోటి సంతకాల సేకరణ

### సంతకాలు చేసిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మెడికల్ కాలేజీ ప్రయివే టీకరణకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డిఆదేశాల మేరకు గురువారం పులివెందుల పట్టణంలోని జగన్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కోటి సంతకాల సేకరణకార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి లు సంతకాలు చేశారు. ఈ సందర్భగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిమాట్లాడుతూ, తమ వంతుగా పులివెందుల నియోజకవర్గం నుంచి స్వచ్చందంగా సుమారు 1,50,000 వేల మంది నుంచి సంతకాలను సేకరించేలా ప్రణాళిక సిద్ధంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు పచ్చందంగా వచ్చి సంతకాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## కూటమితోనే అభివృద్ధి పాలన సాధ్యం

– ఓ వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధే లక్ష్యంగా పాలన

– ప్రధాన రోడ్ల పనులపై సమీక్షా – త్వరితగతిన పూర్తి చేయాలి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** టిడిపి కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ వేంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగట్టు రఘునాథ్ రెడ్డి అన్నారు. గురువారం ప్రధాన రోడ్ల పనులపై ఆయన సమీక్షించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని తమ ప్రభుత్వం ఓ వైపు ప్రజా సంక్షేమంతో పాటు మరోవైపు అభివృద్ధే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. విజనరీ కలిగిన నేత సిఎం చంద్రబాబు అని, ఆయన సారధ్యంలో రాష్ట్రం ప్రగతి వైపు నడుస్తోందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైందన్నారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఇంఛార్జి బిటెక్ రవి కృషి ఎనలేనిదన్నారు. తమ మంచి ప్రభుత్వంతో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ ఇఇ ఎం.కే.మాధవి, డీఇ వేణుగోపాల్, ఏఇ మనోహర్ రెడ్డి, టిడిపి కన్వీనర్ రామమునిరెడ్టి, సీనియర్ నేతలు షబ్బీర్, బాలస్వామిరెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ జగన్నాథరెడ్డి, నాయకులు వేమాకుమార్, మహమ్మద్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు యువత సమాజ మార్పుకు ప్రతినిధులు

### -ఓటరుల చైతన్యం-సమాజ మార్పు కై యువత ప్రతిజ్ఞ -శాంతినగర్ కాలనీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 4వ రోజుకు చేరిన ప్రత్యేక శిబిరం




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** విద్యార్థులు యువత సమాజ మార్పునకు ప్రతినిధులని ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణ స్పందనని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ త్రివిక్రమ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నాలుగవ రోజు కొనసాగుతున్న ప్రత్యేక శిబిరాన్ని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నైతిక ఓటు హక్కు వినియోగం తోనే సుశాసనం సాధ్యమని సూచించారు.అందరి కోసం ఒక్కడు నిలిచి, ఒక్కని కోసం అందరు కలిసి, ప్రజాస్వామ్య మనుగడను కాపాడుకోవాలంటే ఓటు హక్కు ఒక్కటే మార్గం అని తెలిపారు. ఇంగ్లీష్ అధ్యాపకుడు వేణుగోపాల్ సీనియర్ అధ్యాపకులు సంటప్ప, నరహరిలు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యత పెద్దల ఓటు హక్కు ఈ యొక్క మూలాధారాలు, బాధ్యతాయుత ఓటరుకు కావాల్సిన అవసరాన్ని వివరిస్తూ విద్యార్థులను ప్రేరేపించారు . ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉపాధ్యాయులు స్థానికులు పాల్గొన్నారు.

## విద్యార్థికి రక్తం వచ్చేలాగా కొట్టిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

### – సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న సుశాంత్ విద్యార్థిని తెలుగు ఉపాధ్యాయులు నారాయణస్వామి ఎలక్ట్రిక్ వైర్ తో విద్యార్థిని బొబ్బలు వచ్చేలా కొట్టడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ.. విద్యాబుద్ధులు నేర్పేటువంటి ఉపాధ్యాయులే విద్యార్థులను చితక బాద టం రక్తం వచ్చేలాగా కొట్టడం అనేది చాలా బాధాకరమైన విషయం, చదువు చెప్పే క్రమంలో ఉపాధ్యాయులు కొట్టడం పరిపాటే కానీ ఆపేరుతో రక్తగాయాలయ్యే విధంగ. కొట్టడం ఎంత వరకు కరెక్ట్ అని వారు ప్రశ్నించారు. ఎక్కడో గేటుదగ్గర వున్న బాలుడుని లాక్కుంటూ కొట్టుకుంటూ రావటం అనాగరికమని వారన్నారు. సంఘటనను తోటి ఉపాధ్యాయులు తప్పని ఒప్పుకుంటే ఒకరిద్దరు ఉపాధ్యాయులు బెదిరించే ధోరణిలో మాట్లాడటం వారికీ తగదని వారు పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో రోజువారీగా అనేక ప్రాంతాల్లో ఇలాంటివి సంఘటనలు జరుగుతున్నప్పటికీ ఉపాధ్యాయులలో చలనం రాకపోవడం దారుణమని వారన్నారు. విద్యార్థులు క్లాస్ రూమ్ లో తినుబండారాలు తింటూ కనిపిస్తే వాళ్ళను చితకబడటం, నోటికి వచ్చినట్లు తిట్టడం వంటివి ఆయన చేస్తారని విద్యార్థులు మా దృష్టికి తెచ్చారని వారు అన్నారు. విద్యార్థులతో ఆందోళన చేసినప్పటికీ విద్యార్థులు ఎందుకు వెళ్లారని వాళ్ళని బెదిరించడం, వచ్చిన నాయకులను కూడా మాట్లాడడం వంటిది చేయడం జరిగిందని వారు అన్నారు. కావున ఏదైతే విద్యార్థి పై రక్తం వచ్చేలాగా కొట్టినటువంటి నారాయణస్వామి గారిని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన చేస్తామని వారన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సోమి రెడ్డిపల్లి అరవింద్, దేవ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వైద్య విద్యను దూరం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ అడుగులు

### మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపీ నిరంతర పోరాటం – జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం పేద ప్రజలకు వైద్య విద్యను దూరం చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి నిరంతర పోరాటం చేస్తుందని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందులలోని వైయస్సార్ ఆడిటోరియం నందు వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేయబడుతున్నటువంటి కోటి సంతకాల కార్యక్రమానికి జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 ఏళ్ల %హా=జూ% పాలనలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వైద్య రంగాన్ని సువర్ణ అధ్యాయంగా మారిస్తే చంద్రబాబు ఆ కార్యక్రమాలను నీరుగారుస్తూ ప్రజలకు ఆరోగ్య భద్రత లేకుండా చేస్తున్నారని, ప్రతి జిల్లాకు ఒక బోదానాసుపత్రి ఉండాలన్న సంకల్పంతో తెచ్చిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ, తన బినామీలకు, తన మనుషులకు కట్టబెట్టే ప్రయత్నం చూస్తున్నారని దీన్ని వ్యతిరేకిస్తూ వైయస్సార్సీపి ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించి, ప్రజావైద్యం ప్రజల హక్కు. ప్రజల ఆస్తులు ఎప్పటికీ ప్రజలకే చెందాలన నినాదంతో ప్రజలనుంచి సంపూర్ణ మద్దతును కోరుతున్నామని, వివిధ అంశాలను ప్రజల ముందు ఉంచుతూ ఒక పౌరుడిగా మీరు అవగాహన పెంచుకోవడమే కాకుండా, ప్రజలు చైతన్యవంతులయి మెడికల్ కాలేజీ లపై తప్పు ఒప్పులను గుర్తించాలన్నారు. మనకోసం మన జగన్మోహన్ రెడ్డి 26 జిల్లాలకు 29 మెడికల్ కాలేజీలను నిర్మించి ఆంధ్రప్రదేశ్ ను ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా చేయాలనుకునే సంకల్పానికి అడుగులు వేసి వాటి సహకారానికి పూర్తిస్థాయిలో ప్రయత్నించి నిర్మాణాలు కూడా పూర్తి చేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం మెడికల్ కళాశాలలను పి పి పి పేరుతో ప్రైవేటీకరణకు అడుగులు వేస్తున్నారని, మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో నిర్వహిస్తామంటే వైద్య కళాశాల నిర్వహణ బాధ్యత నుంచి ప్రభుత్వం పరోక్షంగా వదిలించుకుని ప్రైవేటు వాళ్లకు వైద్య విద్యను అప్పగించడమే అవుతుందని, రాజకీయాలు పార్టీలకు అతీతంగా నాయకులు ప్రజాసంఘాల నేతలు విద్యార్థులు యువత ప్రజలు తరలివచ్చి చంద్రబాబు వైఖరికి నిరసనగా కోటి సంతకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తద్వారా ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేసే ఆలోచనను చంద్రబాబు విరమించుకునేలా చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఎంపీ అవినాష్ రెడ్డి ని నిశ్చితార్థానికి ఆహ్వానించిన కోగటం వీరారెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ని తన సోదరుని కుమారుడు, తన బావమరిది కుమార్తె నిశ్చితార్థ వేడుకలకు రావాలని ఆహ్వానించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టి యు ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చింతకుంట సర్పంచ్ కోగటం వీరారెడ్డి. గురువారం పులివెందులలోని ఎంపీ కార్యాలయం నందు అవినాష్ రెడ్డి ని కలిసి నేడు శుక్రవారం ఉదయం 11 గంటలకు తన కుటుంబ సభ్యుల నిశ్చితార్థ వేడుకలకు రావాలని ఆహ్వానించిన కోగటం వీరారెడ్డి. ఎంపీ ని కలిసిన వారిలో కోగటం వేణుగోపాల్ రెడ్డి, ఎల్ వీర రాఘవరెడ్డి, ఎల్ వీరశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్యాయత్నం - కాపాడిన పోలీసులు




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మద్యం మత్తులో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన ఓ వ్యక్తిని రైల్వే పోలీసులు కాపాడారు. రైల్వే పోలీసులు వివరాల మేరకు ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన రామాంజనేయులు అనే వ్యక్తి ఇంటి వద్ద గొడవపడి పూటుగా మద్యం తాగారు. ఆ మత్తులో పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే లైన్ లో ఆత్మహత్యకు యత్నించారు. రాత్రి విధుల్లో ఉన్న వీరనారాయణ ట్రైన్ బీట్ సిబ్బంది రామాంజనేయరెడ్డి లో వెంటనే స్పందించి ఘటన స్థలానికి చేరుకునే ఆ వ్యక్తిని కాపాడారు. అతిగా మద్యం సేవించడం వలన కలిగే అనర్థాలను వివరించి ప్రాణ విలువ తెలియజేసి నిర్వహించారు. వ్యక్తిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. తగిన సమయంలో స్పందించి ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడిన రైల్వే పోలీసులను వారి కుటుంబ సభ్యులు స్థానికులు అభినందించారు.

## ఆడపిల్లల రక్షణ, విద్య, సాధికారతే లక్ష్యం

### – పిహెచ్సి డిహెచ్ఇఓ షఫిఉన్నిషా



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఆడపిల్లల రక్షణ, విద్య, సమానత్వం, సాధికారతే లక్ష్యంగా సేవ్ గర్ల్ చైల్డ్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తాళ్లపల్లి పిహెచ్సి డిప్యూటీ హెల్త్ ఎడ్యూకేటర్(డిహెచ్ఇఓ) షఫిఉన్నిషా అన్నారు. గురువారం పిహెచ్సి పరిధిలోని ఏపి రెసిడెన్షియల్ గురుకుల మైనారిటీ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ భ్రూణ హత్యలు, బాల్య వివాహాలు వంటివి అన్యాయాలను నిరోధించడం, ఆడ పిల్లలను విద్యను అందించడం, సమాజంలో వీరిని గౌరవించేలా ప్రజల్లో అవగాహన కల్పించడమే సేవ్ గర్ల్ చైల్డ్ ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం వెయ్యి మంది మగ పిల్లలకు 918 మంది మాత్రమే ఆడ పిల్లలు ఉన్నారన్నారు. దీనితో అసమతుల్యత ఏర్పడి సామాజిక సంక్షోభం వస్తుందన్నారు. ఆడ పిల్లలను సంరక్షించి, చదివించాలనే ఉద్దేశంతో 2025, జనవరి 22న బేటి బాచావో బేటి పడావో కార్యక్రమాన్ని దేశ ప్రధాని ప్రారంభించారన్నారు. అలాగే లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, ఒక వేళ నిర్వహిస్తే భారీ జరిమానాతో పాటు 3 ఏళ్ల జైలుశిక్ష విధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుగుణమ్మ, సిహెచ్ఓలు వెంకటరత్నం, రమాదేవి, సూపర్వైజర్ అంకయ్య, స్టాఫ్ నర్సు అరుణ, ఏఎన్ఎం స్వర్ణ, ఆశాలు, విధ్యార్థినిలు పాల్గొన్నారు.

## నేడు,రేపు ఓ ఎస్ అర్ పైన శిక్షణ కార్యక్రమం:ఎంపిడిఓ

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం ఆదేశాల మేరకు మండలంలోని మండల ప్రజా పరిషత్ సభా భవనము సమావేశ భవనంలో నేడు,రేపు రెండు రోజులు ఉదయం నుండి సాయంత్రం వరకు సొంత మూల ఆదాయము పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిరణ్ మోహన్ రావు పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమానికి మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,సర్పంచులు తప్పకుండా హాజరు కావలసినదిగా ఎంపిడిఓ ఆదేశించారు.కావున మండలం సచివాలయాల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని సర్పంచులకు, సంబంధిత సచివాలయ సిబ్బంది కార్యక్రమానికి తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

# నేడు, రేపు మండలంలోని సర్పంచ్ లకు వనరుల ఆదాయం పైన శిక్షణ కార్యక్రమం

## – మండల అభివృద్ధి అధికారి జె. సుబ్బారెడ్డి



**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ప్రజా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి ఆదేశాల మేరకు దువ్వూరు మండలం లోని గ్రామ సర్పంచులకు ఆదాయ వనరుల మీద నేడు రేపు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి జె. సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ సభా భవనము నందు నేడు17వ తేదీ శుక్రవారం, రేపు18వతేది శనివారం రెండు రోజులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు సొంత వనరుల ఆదాయము పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించబడునని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ,తప్పకుండా హాజరు కావల సినదిగా ఆయన తెలిపారు. మండల సచివా లయాల పరిధిలోని పంచాయతీ కార్య దర్శులు తమ పరిధిలోని సర్పంచులకు ,సం బంధిత సచివాలయ సిబ్బందికి తెలియపరచి శిక్షణ కార్యక్రమానికి తప్పక హాజరగుటకు చర్యలు తీసుకోవలసినదిగా కోరారు. ఈ కార్య క్రమానికి హాజరగు సిబ్బంది తమ యొక్క ఆధార్ కార్డు నకలను తప్పకుండా వెంట తీసుకుని రావలసినదిగా ఎంపీడీవో సూచించారు.

# మోడీ పర్యటన విజయవంతంకు చలో కర్నూల్

## బిజెపి నాయకులు కందుల మురళీమోహన్ రెడ్డి



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** భారత ప్రధాన మంత్రి నరేంద్రమోది కర్నూలు జిల్లాకు పర్యటన సందర్భంగా కడప బిజెపి నాయకులు కందుల మురళీమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు పది వాహనాలలో 500 మంది జనం సమీకరణతో కడప నుండి జీఎస్టీ సక్సెస్ మీటింగ్ కు కర్నూలుకు బయలుదేరారు. ముందుగా కడపలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలు అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని కోరారు. నరేంద్ర మోడీ మరి ఐదేళ్లు ఈ దేశానికి ప్రధానమంత్రిగా ఉండాలని ఆకాంక్షించారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన జీఎస్టీ ద్వారా ఇటు ప్రజలకు వ్యాపారస్తులకు మేలు జరుగుతుందని చెప్పారు. ఈ కార్య క్రమంలో బిజెపి నాయకులు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# బాలల న్యాయ చట్టం, ఫోక్స్ చట్టం పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన

## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని వాణి



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రాజెక్ట్ డైరెక్టర్ కడప వారి ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, అంతర్జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమంలో భాగంగా కడప లోని ప్రభుత్వ మున్సిపల్ ఉన్నత పాఠశాల యందు విద్యార్థినులకు బాలల న్యాయ చట్టం ,ఫోక్స్ చట్టము, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 తోపాటు పిల్లలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు ,వాటి బారిన పడకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని వాణి, రీగల్ ఆఫీసర్ సునీత రాజు లు తెలియ జేశారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న పిల్లలు ఏ పని చేసినప్పటికీ ఆలోచించి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్త పడాలని సత్ప్రవర్తనతో మెలగాలని అప్పుడే మీరు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరుకోగలరని, తొదరపాటు నిర్ణయాలతో చక్కటి భవిషత్ ను కోల్పోకూడదు అని, మంచి చెడులు గ్రహిస్తూ అవగాహనతో నడుచుకున్నప్పుడే వారి ఉజ్వల భవిషత్తు కు బాటలు వేసిన వారు అవుతారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైసర్ సరిత, మాబుచన్ పాఠశాల అధ్యాపకులు పాల్గొనడం జరిగినది.

# కోడి పాయే లచ్చన్నది" షార్ట్ ఫిల్మ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన శ్రీ విరజానంద స్వామి

## -బుజ్జలయ్య ప్రెజెంట్స్ ఆధ్వర్యంలో తోట్లపల్లె యువకులు




**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలం తోట్లపల్లె యువకుల ఆధ్వర్యంలో బుజ్జలయ్య ప్రెజెంట్స్ వారి ఆధ్వర్యంలో "కోడి పాయే లచ్చన్నది" షార్ట్ ఫిల్మ్ వాల్ పోస్టర్‌ను గురువారం నాడు ఆవిష్కరించారు. ఈ చిత్రాని కె.జీవన్ కుమార్ దర్శకత్వంలో స్వయంగా రూపొందించారు. ఈ క్రమంలో బుజ్జలయ్య ప్రెజెంట్స్ ,వారి కోడి పాయే లచ్చన్నది షార్ట్ ఫిల్మ్ చిత్ర వాల్ పోస్టర్ ను శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ విరజానంద స్వాముల వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ క్రమంలో చిత్రానికి సంబంధించిన నిర్వాహకులు తోట పల్లె యువకులను, తారాగణం, సాంకేతిక నిపుణులను ఆయన ఆశీర్వా దించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ షార్ట్ ఫిల్మ్ ను త్వరలో దీపావళి సందర్భంగా తోట్లపల్లె టాలెంట్స్ అనే యూట్యూబ్ ఛానెల్ లో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం, నిర్వాహకులు తెలిపారు. ఈ సినిమా ట్రైలర్ సోషల్ మీడియాలో భారీ స్పందన వచ్చిందన్నారు.ఈ క్రమంలో కోడి పాయే లచ్చన్నది షార్ట్ ఫిల్మ్ చిత్రాన్ని తెరకెక్కించిన తోట్లపల్లె యువకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నటులు హరి, శ్రీకాంత్, సుభాష్,సురేంద్ర, భాగ్య రాజు,సందీప్,అనిల్,బాల బ్రహ్మయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# సృష్టిలో ప్రతి జీవికీ ఆహారం అవసరం

## – ఎన్ఎస్ఎస్ అధికారి డా.తిరుపతి రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** సృష్టిలో జీవిస్తున్న ప్రతి జీవికీ ఆహారం అవసరమని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ విభాగం 14 అధికారి డా.తిరుపతి రెడ్డి అన్నారు. గురువారం జాతీయ సేవా పథకం 14 ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహారం మితంగా తీసుకుంటే ఔషధంలా పని చేస్తుందన్నారు. నేటి తరం జీవన విధానంలో ప్రాచాత్య సంస్కృతీకీ అలవాటు పడి సాంప్రదాయ సమతుల్యమైన ఆహారం తీసుకోవడం లేదన్నారు. ఎక్కు వగా జంక్ ఫుడ్ కీ అలవాటు పడి అనారోగ్యం పాలవుతున్నట్లు వివరిం చారు. చిన్న వయసులోనే కంటి చూపు తగ్గడం, రక్తహీనత, బలహీనత, కీళ్ల నొప్పులు, తల వెంట్రుకలు తెల్లగా మారడం వంటి అనర్థాలు చోటు చేసు కుంటున్నట్లు వెల్లడించారు. ఆకు కూరలు, కూరగాయలు, పండ్లతో పాటు తగిన నీరు తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, విధ్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలలను గుర్తింపు రద్దు చేయాలనీ కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారి డిఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడప నగర శివారులో వికాస్ దిన్నేపాటి బసిరెడ్డి పాఠశాల యాజమాన్యం ఐదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థి విక్షిత్ నాయక్ పై దాడికి నిరసనగా విద్యార్థి తల్లిదండ్రులు బంధువులతో కలిసి విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి డిఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కడప నగర పరిధిలో వికాస్ దిన్నేపాటి బసిరెడ్డి పాఠశాల కరస్పాండెంట్ బసిరెడ్డి పాఠశాల నవోదయ ,సైనిక్ కోచింగ్ సెంటర్ కు అనుమతి లేకపోయినా పాఠశాల విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తూ వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ చింతకొమ్మదిన్నె మండలం సుగాలబిడికి చెందిన 5వ తరగతి విద్యార్థి విక్షిత్ నాయక్ కు విచక్షణ రహితంగా పిరుదుల పై దాడి చేసి స్వయాన పాఠశాల కరస్పాండెంట్ బసిరెడ్డి దాడి చేయడం సబబు కాదని ఖండించారు. ఇది తెలిసిన డిప్యూటీ డీఈవో రాజగోపాల్ రెడ్డి, పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ వాళ్లకు బాధ్యత లేనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల దగ్గర నుండి నిత్యం మామూళ్లతో సరిపెట్టుకుం టున్నా రన్నారు వికాస్ పాఠశాల కరస్పాండెంట్ దిన్నేపాటి బసిరెడ్డి,హ్యాపీ కిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి విద్యార్థి తల్లిదండ్రుల సుగాలిబిడికి ఇంటి దగ్గరికి వెళ్లి విద్యార్థి తల్లిదండ్రులను కులంతో దూషించి మీరు ఎస్టీ వాళ్లు కనుక డబ్బులు ఏమైనా కావాలా కించపరిచే విధంగా మాట్లాడి భయాందోళనకు ఆందోళనకు గురి చేశారన్నారు. ఇలాంటి ఘటనలు జరుగుతున్న జిల్లా యంత్రాంగం ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నట్లు




అని వారు ప్రశ్నించారు. ఆందోళన చేస్తున్న వారి వద్దకు జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ శంషుద్దీన్ వచ్చి తక్షణమే ఆ రెండు పాఠశాలలకు నోటీసులు జారీ చేస్తామని, ఇలాంటి ఘటనలు జరగకుండా పై అధికారులతో మాట్లాడి గుర్తింపు రద్దు కోసం కూడా సిఫార్సు చేస్తామన్నారు.పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.ఎం .ఓబులేష్ యాదవ్ ,ఆర్.ఎం.పి.ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎన్.రాజా, ఏఐఎస్ బి జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్రప్రసాద్ ,పిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొడవటికంటి నాగరాజు, ఏఐబిఎస్ఎస్ జిల్లా కార్యదర్శి బి.జగన్ నాయక్ ,ఆర్ వీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల జగదీశ్ ,ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురురు బాబు,జిల్లా అధ్యక్షులు కొట్టం సుబ్బారావు,ఆర్ఎంపిఐ జిల్లా నాయకులు సుధాకర్, ఎన్ఎస్ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# యోగి వేమన విశ్వవిద్యాలయం నూతన వైస్ ఛాన్సలర్ ని కలిసిన ఎస్ఎఫ్ఐ నాయకులు




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యూనివర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలలను అభివృద్ధి చేయాలని అదేవిధంగా యూనివర్సిటీలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా చూడాలని వారు అన్నారు. రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన యూనివర్సిటీ స్థానాలలో యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు, నగర నాయకులు అఖిలేష్,నవీన్, దిలీప్, నాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సభలో వాలంటీర్ల విశిష్ట సేవలు

### వాలంటీర్లను సమన్వయ పరచడంలో రాంగోపాల్ రెడ్డి కృషి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** గురువారం కర్నూలులో నిర్వహించినటువంటి "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" కార్యక్రమ విజయవంతానికి శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వాలంటీర్లు విశిష్ట సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలోని వాలంటీర్లు ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ శ్రీ వెంకట సత్యనారాయణ రాజు ఆలోచనలతో సభకు తరలి వచ్చినటువంటి ప్రజలకు అవసరమైన మార్గదర్శకాలను అందిస్తూ వారికి కేటాయించినటువంటి కౌంటర్లలో కూర్చునే విధంగా మరియు సభా స్థలికి చేరుకునేందుకు సలహాలను సభా ప్రాంగణంలో వారికి కావలసినటువంటి అవసరాలను తీర్చడంలో సంబంధిత అధికారుల సమన్వయంతో ముందుండి కార్యక్రమం విజయవంతానికి తమ వంతు పాత్ర పోషించారు.

## చలో కర్నూల్‌కు తరలిన జనసేన నాయకులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కర్నూలు, నంద్యాల జిల్లాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన, శ్రీశైలం మల్లన్న దర్శనానికి, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రోగ్రాంకి గురువారం విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడి కార్యక్రమాలలో పాల్గొనేందుకు ప్రొద్దుటూరు నుండి జన సైనికులు బయలుదేరి వెళ్లారు. జనసేన పార్టీ సుంకర మురళి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు జనసేన పార్టీ నాయకులు నరేంద్ర బాబ్జీ, రామాజీ ప్రసాద్, మంచి శివ కుమార్, కాశెట్టి శ్రీనివాసులు, వెంకట సుబ్బయ్య, వీరం పవన్ తదితరులు బయలుదేరి వెళ్లారు.

## మానవత్వం చాటుకున్న మేఐహెల్ప్‌యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలో గుర్తు తెలియని వ్యక్తి రైల్ ప్రమాదంలో మరణించగ మూడు రోజులు అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు రాకపోవడంతో పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, అహమ్మద్ హుస్సేన్, ఈశ్వర్ వర్ధన్ రెడ్డి, కృపా ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు మైఖేల్ బాబు, సుమన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు, సొంత మూల ఆదాయముపైన శిక్షణ కార్యక్రమం : ఎంపీడీవో గౌస్ బాషా



**కమలాపురం మేజర్‌న్యూస్ :** జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం ఆదేశాల మేరకు మండలంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో నేడు,రేపు రెండు రోజులు ఉదయం నుండి సాయంత్రం వరకు సొంత మూల ఆదాయము పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గౌస్ బాషా పేర్కొన్నారు.శిక్షణ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టెంట్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,సర్పంచులు తప్పకుండా హాజరు కావలసినదిగా ఎంపిడిఓ ఆదేశించారు.కావున మండలం సచివాలయాల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని సర్పంచులకు, సంబంధిత సచివాలయ సిబ్బంది కార్యక్రమానికి తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

# పర సేవయే పరమ ధర్మం.. యోగివేమన మాటలు స్ఫూర్తిదాయకం..

## వై.వి.యు. విసి. ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్




**పెండ్లిమర్రి, వై.వి.యు., మేజర్‌న్యూస్ :** పర సేవ చేయడమే పరమ ధర్మము.. పరుల బాధను అర్థం చేసుకున్న వాడే పరమ భక్తుడు' అన్న వేమన మాటలు మనందరికీ స్ఫూర్తి మంత్రాలు. ఆయన ఆదర్శ భావజాలం యోగివేమన విశ్వవిద్యాలయంలో ఉన్న మనందరి మనసులలో ఇమిడి పోవాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఉద్ఘాటించారు. యోగివేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజానికి విస్తృత సేవలు అందించిన కళాశాలలు, ప్రోగ్రాం ఆఫీసర్లు, వాలంటీర్ల కు యోగివేమన విశ్వవి ద్యాలయ జాతీయ సేవ పథకం -2025 అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని అన్నమాచార్య సేనెట్ హాల్లో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ సోషల్ మీడియా, ఎంటర్టైన్మెంట్, ఎంజాయ్మెంట్ లో మునిగి తేలుతున్న యువతకు వాలంటీర్లంతా ఆదర్శ దాయక మన్నారు. ఎలాంటి ప్రయోజనం ఆశించకుండా సంస్థాగతంగా అందించే మీ సేవ అనిర్వచనీయమని విశ్వవిద్యాలయంలో ఆచార్య మధు బొటానికల్ గార్డెన్ లో ఒక అడవిని నిర్మించారని ప్రశంసించారు. ఆయన మొక్కలను ప్రాణప్రదంగా పెంచుతూ ఉండడంచూస్తే ముచ్చటేస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి సేవ జీవితంలో భాగం కావాలన్నారు. గ్రామీణ ప్రజలను ప్రభుత్వ పథకాలు ఆరోగ్యం విద్య, మూఢనమ్మకాలు వంటి అంశాలపై నిత్యం చైతన్యం చేయాలని సూచించారు. విశ్వవిద్యాలయం తరఫున సేవ సైనికులకు సహకారం అందించడానికి తాను ఎప్పుడు సిద్ధమన్నారు. ఇన్చార్జి రిజిస్ట్రార్ పద్మ మాట్లాడుతూ జాతీయస్థాయి అవార్డులు సొంతం చేసుకునే స్థాయికి వై.వి.యు. ఎన్.ఎస్.ఎస్ చేరుకుంటుందని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టీ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశలో మీకున్న సేవ భావం భవిష్యత్తులో పరిపూర్ణమైన వ్యక్తిగా నిర్మిస్తుందన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. ఎన్. వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కడప అన్నమయ్య జిల్లాల స్థాయిలో జాతీయ సేవా పథకం సేవల గురించి వివరించారు. విశ్వవిద్యాలయ ఉత్తమ అవార్డులకు ఎంపికైన వారికి వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ చేతుల మీదుగా పురస్కారాలను ప్రధానం చేశారు. అవార్డులు అందుకున్న వారిలో ఉత్తమ వాలంటీర్లు డి శ్రావణి( ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజంపేట), డి. సిద్ధయ్య, (ఎస్.బి.ఎస్వైఎం డిగ్రీ కళాశాల, మైదుకూరు), కేబి ఈశ్వర్( వై వి యూ కాలేజ్), కే శ్రీనివాసులు రెడ్డి (వై వి యు పి జి కళాశాల), ఉత్తమ ప్రోగ్రామ్ ఆఫీసర్లుగా డాక్టర్ కె. గోవింద రెడ్డి, (ప్రభుత్వం. జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్, కడప ),డాక్టర్ యు. సునీత, (ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, పులివెందుల), సి. మల్లేశ్వరమ్మ, (వైఎస్ఆర్ వి ప్రభుత్వం. డిగ్రీ కళాశాల, వేంపల్లి,), డాక్టర్ ఎ. నాగరాజు, ( ప్రభుత్వ. కాలేజ్ ఫర్ మెన్ (ఎ), కడప). డాక్టర్ పి. వెంకట కృష్ణా రెడ్డి,( ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైదుకూరు), డాక్టర్ ఎస్ సునీత, (యోగి వేమన విశ్వవిద్యాలయ కళాశాల, కడప), డాక్టర్ ఎస్.పి. వెంకట రమణ, (యోగి వేమన విశ్వవిద్యాలయ కళాశాల, కడప) ఎంపికయ్యారని తెలిపారు. ఉత్తమ కళాశాలల ప్రిన్సిపల్స్‌గా సి. సూర్యారావు, (ప్రిన్సిపల్ గౌ. జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్, కడప), డాక్టర్ పి. నారాయణ రెడ్డి, (ప్రిన్సిపల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైదుకూరు), ప్రొఫెసర్ టి.శ్రీనివాస్, (ప్రిన్సిపల్ యోగి వేమన యూనివర్సిటీ కాలేజ్) లకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీ.వో.లు, వలంటీర్లు పాల్గొన్నారు.

## మహిళా ప్రభుత్వ కళాశాలలో ఎన్‌సిసి కార్యకలాపాలపై అవగాహన



**కడప, ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గవర్నమెంట్ కళాశాల ఫర్ ఉమెన్ (స్వయంప్రతిపత్తి), కడపలో విద్యార్థుల ప్రవేశ కార్యక్రమం (స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం) మూడవ రోజు ఎన్ సి సి కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గణితశాస్త్ర విభాగ ఉపన్యాసకురాలు మరియు ఎన్సిసి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. బి. స్వరూపా విద్యార్థులతో పరస్పర చర్చ జరిపి, ఎన్ సి సిలో భాగస్వామ్యం వలన విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ నైపుణ్యాలు మరియు వ్యక్తిత్వ వికాసం కలుగుతాయని వివరించారు. ప్రిన్సిపల్ డా. వి. సలీం బాషా విద్యార్థులు ఎన్సిసి కేడెట్లుగా చేరేందుకు ఆసక్తి చూపాలని కోరుతూ, ఎంపిక శారీరక సామర్థ్య పరీక్షల ఆధారంగా జరుగుతుందని తెలిపారు. తదుపరి సెషన్‌లో ప్రభుత్వ హోమియోపతి కళాశాల, కడపకు చెందిన డా. షేక్ షహీర్ హుస్సేన్ మరియు వైద్యుల బృందం కార్డియో పల్మనరీ రీససిటేషన్ పై అవగాహన మరియు ప్రాక్టికల్ ప్రదర్శన నిర్వహించారు. హృదయ ఆగడం, విద్యుత్ షాక్, ప్రమాదాలు, గుంపు తొక్కిసలాట వంటి అత్యవసర సందర్భాల్లో సిపిఆర్ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ ఐ పి కమిటీ సభ్యులు డా. కె. ప్రకాష్ నారాయణ రెడ్డి, వి. కుమార్, డాక్టర్ ఎం. గురు మోహన్ రెడ్డి మరియు జి.పి. ఆశలత సమన్వయంతో నిర్వహించారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ కబడ్డీ టోర్నమెంట్ విజయవంతం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ మై భారత్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన జిల్లా స్థాయిలో వాలీబాల్ కబడ్డీ పోటీలు విజయవంతం అయ్యాయి. కార్యక్రమంలో పాల్గొన్న టౌన్ సిఐ సదాశివయ్య విజేతలకు ప్రథమ బహుమతి 10,000, ఆర్పిపి కళాశాల వారు ద్వితీయ బహుమతి 7000, ట్రోఫీ ప్రశంసా పత్రం అందజేశారు. అలాగే జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు కూడా నిర్వహించగా మొదటి స్థానంలో రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ నిలిచి 10,000, ద్వితీయ స్థాయిలో కమలాపురం ఎస్ఎస్ఆర్ నిలిచి 7000 రూపాయలు బహుమతిగా గెలుపొందారు. ఈ కార్యక్రమంలో వికసిత ఫౌండేషన్ శూలం లక్ష్మీదేవి, హరిత రెడ్డి, ఉర్లంకల వెంకట్ యాదవ్, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ నాగార్జున యాదవ్, ఒంటేరు శ్రీనివాసరెడ్డి, వేములపాటి సూర్యనారాయణ రెడ్డి ఈ కార్యక్రమానికి గల్ఫ్ మహిళా సేవా సమితి కువైట్ వారు వాలంటరీ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినన సేవా కార్యక్రమాలు

### అంధులకు, మానసిక వికలాంగులకు అన్నదానం



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం పరిధిలోని నల్లగొండ వారి పల్లె గ్రామానికి చెందిన యుగంధర్ నాయుడు 30వ జన్మదిన వేడుకలను పులివెందుల యూట్యూబ్ హరి ఛానల్ వారు రైతుబిడ్డ హరి, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పఠాన్, చిక్కని హరి, మురళి స్వామి ల ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలోని వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో, ఘనంగా నిర్వహించారు. ముందుగా యుగంధర్ నాయుడు జన్మదిన కేకును కట్ చేసి వారికి పంపిణీ చేశారు. అనంతరం లింగాల మండలం ,లింగాల గ్రామ సమీపంలో ఉన్న దీనబంధు ఆశ్రమంలో, 55 మందికి, కడప ఆశ్రమంలో 105 మందికి, మాంసాహారం తో కూడిన ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు యుగంధర్ రెడ్డిని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన దీవించారు.

# పేద మధ్యతరగతి కుటుంబాల వారికి వరం లాంటిది జీఎస్టీ

**జీఎస్టీ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి**
**రవాణా శాఖాధికారి ప్రసాద్**




**కమలాపురం, మేజర్‌న్యూస్:** పేద మధ్యతరగతి కుటుంబాల వారికి ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ వరం లాంటిదని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించగలరని జీఎస్టీ అధికారులు, రవాణా శాఖ అధికారి ప్రసాద్ పేర్కొన్నారు.జీఎస్టీ పై అవగాహన పెంపొందించేందుకు గురువారం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ అడ్డరోడ్డు నుండి సబ్ జైలు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వస్తువులపై జీఎస్టీని తగ్గించిన నేపథ్యంలో ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి తగ్గిన ధరలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయా షాపుల వారు జీఎస్టీ రేట్ల పట్టికను ఏర్పాటు చేయాలని జిఎస్టి పై ప్రజలకు అవగాహన కల్పించేలా చూడాలని వినియోగదారులకు ఎంతో మేలు చేసే జీఎస్టీపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. జిఎస్టి అవగాహన పెంపొందించని ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడవచ్చు అన్నారు. నీ ఇష్టం తగ్గుదలతో ఎంతో ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు అని వస్తే సేవలు పై పన్ను తగ్గింపు విధానంపై ప్రజలకు ఎంతో డబ్బు మిగులుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టు వీలర్ షోరూమ్స్ ఆటో షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య కాలనీలోని మురికి ప్రాంతాన్ని పట్టించుకోరా?

**హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు**



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలోని సుందరయ్య కాలనీ మురికి ప్రాంతాన్ని మరియు కంపచెట్లను తొలగించాలని హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాదరావు పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుందరయ్య కాలనీ మొత్తం తిరిగి వారి పరిస్థితులను అడిగి తెలుసుకోవడం జరిగిందని, కాలనీలో మురికి నీరు వెళ్ళుటకు డ్రైనేజీ కాలువ లేక ప్రజలుఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే రోడ్ల వెంట కంపచెట్లు గుబురుగా ఏర్పడడం వలన పాములు, తేళ్లు (విషపురుగులు) ఇళ్లల్లోకి వస్తున్నాయని భయాన్ని వ్యక్తపరుస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు మురికి కాలువలు శుభ్రం చేసి పూర్తిగా కంపచెట్లను పూర్తిగా తొలగించాలని ఆయన కోరారు. ఇండ్ల మధ్యలో మురికి నీరు నిలిచి ఉండడంతో ఆ దుర్వాసనకు కనీసం అన్నం తినుటకు వాసనకు భరించలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ విషయంపై గ్రామ పంచాయతీ సెక్రటరీకి ఎన్నిసార్లు చెప్పినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు మురికి కాలువలు శుభ్రం చేసి పూర్తిగా కంపచెట్లు తొలగించాలని ఆయన కోరారు.


## శాంతియుత ర్యాలీకి తరలిరండి



**లింగాల, మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలం పార్నపల్లె గ్రామములోని జామియా మజీద్ మరియు మౌక్క మజీద్ నందు గురువారం ముస్లిం ప్రజలకు కలుసుకుని అక్టోబర్ 22 వ తేదీ సింహాద్రిపురం నుండి జరిగే శాంతి యుత పాదయాత్రకు ముస్లిం యువత మరియు ముస్లిం మహిళలు, ముస్లిం ప్రజలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర ముస్లిం ఐక్యవేదిక అధికార ప్రతినిధి సయ్యద్ ఖలీల్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం ఐక్యవేదిక కార్మిక సంఘ విభాగం అధ్యక్షుడు షేక్ హిమాంబాషా, సింహాద్రిపురం ముస్లిం ఐక్యవేదిక మండల అధ్యక్షుడు నజీర్, లింగాల మండల ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షుడు షేక్ షరీఫ్,షంషిర్ కడప జిల్లా కార్మిక నాయకులు షంషిర్ కమలాపురం, పార్నపల్లె మజీద్ ముతవల్లీలు ఖాదర్ వలీ ఉస్మాన్ ఖాజి గారు మరియు మతపెద్దలు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి**




**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి పాలన ప్రారంభమై 16నెలలు ఐనదని ఇప్పటికి రాష్ట్రానికి చేసింది శున్యమని మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి అన్నారు, మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమమును మైదుకూరులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ టిడిపి వారికి దోచిపెట్టడమే లక్ష్యంగా చేసుకొని కూటమి ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నారన్నారు. జగన్ పాలనతో పోల్చుకోవడానికి కూడా కూటమి ప్రభుత్వానికి ఎలాంటి అర్హత లేదన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేట్‌పరం చేస్తే విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుందని. పేద మధ్యతరగతి వారికి పెద్ద పెద్ద డాక్టర్లు అయ్యే అవకాశం కోల్పోతారని కాబట్టి ప్రైవేట్ పరం చేయడం మంచిది కాదని అన్నారు. తమ నాయకులకు దోచి పెట్టాలని చంద్రబాబు మెడికల్ కాలేజీలను ప్రైవేటీపరం చేస్తున్నాడన్నారు. డాక్టర్ రాజశేఖరరెడ్డి పేదల కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని కూడా చంద్రబాబు నాయుడు నిర్వీర్యం చేశాడని.అమరావతి కోసం చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేస్తున్నాడని అలాగే జగన్మోహన్ రెడ్డి పేదవారికి విద్య, వైద్యం అందాలని ప్రభుత్వ మెడికల్ కళాశాలలు నిర్మిస్తే వాటిని చంద్రబాబు నాయుడు ప్రైవేటుపరం చేసి పేదవారికి విద్య, వైద్యం దూరం చేస్తున్నాడన్నారు. రేపు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ఇచ్చిన హామీలు పూర్తి చేశాను అనిపిస్తేనే ఓటు వేయండి అని ప్రజలను అడిగే దమ్ము చంద్రబాబు నాయుడుకు ఉందా అని ప్రశ్నించారు.మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి పార్టీ కోటి సంతకాల సేకరణ చేస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 10 నుంచి నవంబర్ 22వ తేదీ వరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణపై పలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వంలో నిర్మించిన 17మెడికల్ కాలేజీలు వాటిలో 5 మెడికల్ కాలేజిలు పూర్తి స్థాయిలో నిర్మాణం అయ్యాయని అన్నారు. ప్రజలకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా మారిన కాలేజీలను ఇప్పటి కూటమి ప్రభుత్వం ప్రవేట్‌పరం చేస్తున్న తరుణంలో వాటికీ వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్టంలో కోటి సంతకాలతో గవర్నర్‌ను కలవాలని ఉద్దేశంతో వైసిపి రాష్ట్ర కమిటి తలపెట్టిన కోటి సంతకాల సేకరణ జరుగుతుందన్నారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు కేసి లింగన్న, అట్లూరి వెంకట సుబ్బారెడ్డి, నేట్లపల్లి శివరాం, మూలె భరత్ కుమార్ రెడ్డి, షరీఫ్, పిల్లి నాగయ్య, మహబూబ్ జాని తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# బ్రౌన్ గ్రంథాలయం వేదికగా గొప్ప సాహిత్య సేవలందిస్తాం

**ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్**



**పెండ్లిమర్రి, వైవియు, మేజర్‌న్యూస్:** సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం వేదికగా తెలుగు భాషా సాహిత్యాలను మరింత విస్తృత పరుస్తూ ఆ దిశగా గొప్ప సాహిత్య సేవలందిస్తామని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా బెల్లంకొండ రాజశేఖర్ సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. బ్రౌన్ గ్రంథాలయం వెనుక నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాలను పరిశీలించారు. నూతన భవనాన్ని త్వరలోనే పూర్తిచేస్తా మన్నారు. బ్రౌన్ నివాసమున్న బంగళా, సమాధి చిత్రాలను పరిశీలించి బ్రౌన్ సాహితీ సేవలను, గ్రంథాలయ నిర్మాణానికి ఎవరెవరు ఎంత కృషిచేశారన్న అంశాలను తెలుసుకున్నారు. భాషా పరిశోధన కేంద్రంలో ఉన్న పుస్తకాలను, తాళపత్ర గ్రంథాలను, హ్యాండ్ మేడ్ పేపర్స్, తామ్ర పత్రాన్ని, సిద్ధాంత గ్రంథాలను, బ్రౌన్ రచనలను పరిశీలించారు. గ్రంథాలయ నిర్వహణ, విధివిధానాలను తెలుసుకొని సాహిత్యపరంగా బ్రౌన్ కేంద్రాన్ని మరింత ఉన్న తికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యో.వే.వి.కులసచివులు ఆచార్య పి.పద్మ, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, కాంట్రాక్టర్ మోహన్ రెడ్డి, నాగరాజు, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సలహామండలి సభ్యులు జానమద్ది విజయ భాస్కర్, సంచాలకులు ఆచార్య జి.పార్వతి, సహాయ పరిశోధకులు డా.చింతకుంట శివారెడ్డి, డా.భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమశ్‌రావు, జి.హరిభూషణరావు, జూనియర్ అసిస్టెంట్ ఆర్. వెంకటరమణ, సిబ్బంది, కొత్తపల్లి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


## నాగ నాదేశ్వర ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** మండలం పరిధిలోని శ్రీ నాగ నాదేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులు భక్తుల సహకారంతో వేగంగా కొనసాగుతున్నాయి. కార్తీక మాసంలో స్వామివారి ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యం కల్పించే దిశగా రహదారి, పార్కింగ్ కోసం స్థల సమీకరణ, నీరు,విద్యుత్ సదుపాయాల ఏర్పాటుకు ఆలయ చైర్మన్ గంగవరం సూర్య సుమన్ రెడ్డి, ఆలయ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి కృషి చేస్తున్నారు.శ్రీ నాగ నాదేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గంగవరం సూర్య సుమన్ రెడ్డి, ఆలయ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డితో కలిసి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టామన్నారు.ఆలయ అభివృద్ధి దిశగా ప్రభుత్వ సహకారం కూడా పొందేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అని తెలిపారు. భవిష్యత్తులో ఆలయ పరిసర ప్రాంతంలో వసతి గృహాలు, అదనపు సదుపాయాలను ఏర్పాటు చేయాలన్న ప్రణాళిక ఉందని కమిటీ సభ్యులు తెలిపారు. స్వామివారి అనుగ్రహంతో ఈ పవిత్ర స్థలం ప్రాంతీయ భక్తి కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

## సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహనా సదస్సు ..!

**సైబర్ నేరగాళ్ల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి**
**బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప**




**బద్వేల్, మేజర్‌న్యూస్ :** సైబర్ నేరాల పట్ల విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండి జాగ్రత్త వహించాలని బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప తెలిపారు. గురువారం బద్వేల్ పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్, డిగ్రీ కళాశాల నందు కరస్పాండెంట్ మన్యం గౌతమరెడ్డి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహనా సదస్సును నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పట్టణ సి.ఐ లింగప్ప విద్యారులనుద్దేశించి ప్రసంగిస్తూ నేరగాళ్ళు తెలియని కాల్స్, సందేశాల ద్వారా వ్యక్తులను బెదిరించడం, సోషియల్ మీడియాలో నకిత్ వెబ్ సైట్లను ఉపయోగించి అనుసరించడం, బెదిరించడం, నఖిలీ ఉద్యోగ అవకాశాలు కల్పించి జనాలను దోచుకోవడం, వ్యక్తి గత డేటాను సేకరించుకోని ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేయడం వంటి పలురకాలైన సైబర్ నేరాలకు పాల్పడుతుంటారని తెలుపుతూ ప్రతిఒక్కరు 1930 అనే ఆన్లైన్ సహాయ నంబరును ఉపయోగించుకొని ఇలాంటి నేరాలనుంది బయట పడవచ్చున్నారు. కార్యక్రమంతో విద్యార్థులతోపాటు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. ఈశ్వరయ్య, ఎన్.ఎస్.ఎస్ అధికారి యం. నరసింహులు, మహిళ పోలీస్ కళ్యాణి గారు మరియు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్‌కేఆర్, ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ పై అవగాహన



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ బోటనీ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమా నికి అధ్యక్షులుగా కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ వి సలీం భాషా గారు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి అవగాహన కల్పించడానికి వన్ గ్రాస్ప్ ప్రతినిధులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత చదువులు ఇంటెన్షిప్ల విదేశాలలో విద్యా అవకాశాలు ఉద్యోగ అవకాశాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ వన్ గ్రాస్ప్ ద్వారా 150 కంటే ఎక్కువ యూనివర్సిటీలు లింక్ అయి ఉన్నాయని తద్వారా ఆన్లైన్ కోర్సులు లేదంటే ఆఫ్లైన్ కోర్సులు చేయవచ్చని తెలిపారు. విదేశాలలో ఉన్న విద్య ఉద్యోగ అవకాశాలను ఏ విధంగా అందిపుచ్చుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోటనీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ లైఫ్ సైన్స్ చదివిన విద్యార్థినులకు గల అవకాశాలను వివరించారు. ప్రత్యేకంగా జర్మనీలో ఉచిత విద్యతోపాటు స్టై ఫండ్ కూడా ఇవ్వడం జరుగుతుంది అని అయితే అక్కడ చదవాలి అంటే కచ్చితంగా జర్మనీ భాషను నేర్చుకొని తీరాలిని తెలిపారు అనంతరం విద్యార్థులు ప్రతినిలతో వారికి గల సందేహాలను అభివృద్ధి చేసుకున్నారు.

## బదిలీపై వెళ్ళనున్న హెచ్ఎంకు ఘన సన్మానం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలంలోని రామేశ్వరం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న రామచంద్రారెడ్డి అంతర్ జిల్లా బదిలీలల్లో ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం పూసలపాడు ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు బదిలీ అయిన సందర్భంగా పాఠశాల హెచ్ఎం సౌజన్య అధ్యక్షతన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యా శాఖ అధికారులు వెంకటయ్య, కొండిశెట్టిలు హాజరై వారు మాట్లాడుతూ వృత్తినే దైవంగా బావిస్తూ రామచంద్రారెడ్డి ఎక్కడ పనిచేసిన అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. రిటైర్డ్ హెచ్ఎం ముత్తుముల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రామచంద్రారెడ్డి తను పనిచేసిన గ్రామంలోనే నివాసం ఉండి ఉదయము, సాయంకాలము ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, విద్యలో వెనుక బడిన వారిలో విద్యా సామర్థ్యాలు పెంపొందించేందుకు అహర్నిశలు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు బాలరాజు, పుల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్. వెంకట్రామిరెడ్డి, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్‌టియులో సర్వజ్ఞ 2కె 25 వర్క్ షాప్



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందులపట్టణంలోని జేఎన్టీయూ కళాశాలలో సర్వజ్ఞ 2కె25. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం మొదటి రోజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐకి మంచి ప్రాధాన్యత ఉందని, అలాగే విద్యార్థులు చదువుకొని సరైన మార్గంలో దేశానికి మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ సూచించారు.భారతీయుల ప్రతిభను గుర్తించి అమెరికాను వారు ఎక్కడ ఆక్రమిస్తారో అని భారతీయులను ఇంటికి పంపే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. మూడురోజుల్లో భాగంగా వర్క్ షాపులు టెక్నికల్ క్లాసులు, అలాగే కంప్యూటర్ క్లాసులు నిర్వహిస్తామని ఆయనన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారని ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విష్ణువర్ధన్,వైస్ ప్రిన్సిపాల్ శేషమేశ్వరమ్మ, హెచ్ఓడి, మురళి, కోకన్వీనర్స్,రాధాకృష్ణ, సరిత, కోఆర్డినేటర్ మహేంద్ర, ముని లావణ్య,, అలాగే కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## పీఠానికి మఠానికి తేడా తెలియని వ్యక్తులు కూడా మాట్లాడడం బాధాకరం

### బ్రహ్మ పదం పీఠాధిపతి కృష్ణమాచార్య



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** భవిష్యత్ పీఠాధిపతి ఎంపికపై కడపలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం శ్రీ శ్రీనివాసుల స్వాముల వారు మాట్లాడడం మాకందరికీ విస్మయానికి గురిచేసిందని బ్రహ్మ పదం పీఠాధిపతి కృష్ణమాచార్య అన్నారు.ఆయన గురువారం బ్రహ్మంగారిమఠంలోని బ్రహ్మం స్వామి పార్కు నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ పీఠానికి మఠానికి తేడా తెలియని వ్యక్తులు కూడా భవిష్యత్ పీఠాధిపతి గురించి మాట్లాడడం మాకు చాలా బాధాకరమన్నారు.మఠంలో ఉండేటటువంటి సాంప్రదాయాలు ఏమిటి,ఇప్పటికీ ఎనిమిది తరాలు మారాయని 11 మంది పిఠాధిపతులు మారారని, ప్రస్తుతం రాబోయే పీఠాధిపతి ఎంపికలో ఎన్నో ట్విస్టులు జరుగుతున్నాయని ఆయన ఆవేదన చెందారు.కీర్తిశేషులు వెంకటేశ్వర స్వామి ఐక్యం చెందిన తర్వాత తదుపరి పీఠాధిపతి ఎంపికపై ఆనాడు ఎంతో కులంకుశంగా అధ్యయనం చేసి తదుపరి పీఠాధిపతిగా అందరి అనుమతితో వెంకటాద్రి స్వామిని ఎంపిక చేయడం అనేది ఆనాడే జరిగిపోయిందని ఆయన అన్నారు. శ్రీనివాసుల స్వాముల వారు మాట్లాడుతూ మారుతీ మహాలక్ష్మి ఫిట్ పర్సన్ గురించి నాలుగు,ఐదు సార్లు కోర్టుకు వెళ్లారన్నది అవాస్తవం అన్నారు.కేవలం ఫిట్ పర్సన్ గురించి ఒక్కసారి మాత్రమే మారుతీ మహాలక్ష్మమ్మ గారు కోర్టు మెట్లెక్కారని మిగతా సమయం అంతా వారి కుమారుడు గోవిందస్వామిని మఠాధిపతిగా నియమించుకోవడానికి ఆమె ప్రయత్నం చేసినట్లు ఆయన విమర్శించారు.ఒక స్క్రిప్టును ఎవరో రాసిస్తే ఆ రాసిన దాన్ని మీరు బహిరంగంగా చదవటం అనేది చాలా బాధాకరమన్నారు.ఇక్కడి సాంప్రదాయాలు ఇక్కడి సాంప్రదాయాలు తెలుసుకోకుండా సాధువు అనే ముసుగులో వచ్చి,ఎవరినో మెప్పించడానికి,వారికి నచ్చినట్లు మాట్లాడటం సమంజసం కాదన్నారు.భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞాని అయినటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలోనే మఠాధిపతి ఎంపిక గురించి మీరు విమర్శించడం మీకు తగునా అని ఆయన ఎద్దేవా చేశారు.ఆయన మఠంలో తదుపరి పీఠాధిపతి ఎవరు అనేది ఆయనకు తెలియకుండా ఉంటుందా..?!దాని గురించి మీరు మాట్లాడటాన్ని అది మీ అజ్ఞానానికే వదిలేస్తున్నామన్నారు. “వీరనారాయణ పురము చక్కగా కట్టి వెంకటాద్రి వసము చేసేరయ్యా ధారుని దేవతల దయతోడ పాలించు ధర్మ రాజు పట్టమయ్యేనయా”అని ఆనాడే గురుదేవులు స్పష్టంగా తెలియజేశారన్నారు.ఈ విషయంలో నేను ఎక్కువగా మీకు చెప్పాల్సిన అవసరం లేదనుకుంటాను.గురుదేవులు చెప్పినటువంటి ఏ ఒక్క వాక్యంలో కూడా ఒళ్ళు పోవడం లేదని ఆయన ఆజ్ఞ మేరకే తామంతా ఆయన శిష్యులుగా ఆయన సేవ చేసుకుంటున్నామని అలాంటిది ప్రపంచంలోనే ఏమి జరిగే విషయాలన్నిటిని ముందుగానే తెలియజేసిన స్వామీజీ కి ఆయన మఠంలో తదుపరి పీఠాధిపతి ఎవరనేది తెలియకుండా పోవడం అనేది మీ అజ్ఞానానికి నిదర్శనం అన్నారు.అయినా మఠాధిపతి విషయంలో మీ జోక్యం అవసరం లేదని ధార్మిక పరిషత్ చూసుకుంటుందని ఆయన స్పష్టంగా తెలియజేశారు.కుటుంబ వ్యవహారం అనుకుంటే వారి కుటుంబం చూసుకుంటుంది తప్ప,వారి కుటుంబంలో ఈ అబ్బాయి అర్హుడు ఆ అబ్బాయి అనర్హుడు అని చెప్పే దానికి మీరు ఎవరని ఆయన ప్రశ్నించారు.ఇలాంటి వ్యాఖ్యలు అనేది భక్తులు యొక్క మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉంటాయని ఆయన అన్నారు.ఏపీ సాధు పరిషత్ వారికి ప్రత్యేకించి ఇతరులకు కూడా విశ్వ ధర్మ పరిషత్ వేదిక ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులుగా కృష్ణమాచారి గా నేను చెప్పడం ఏమంటే ఈ మాసం 28వ తారీఖున ఏర్పాటు చేయు మఠాధిపతి అంశంపై ఇరు రాష్ట్రాల గురుదేవుల భక్తులు వచ్చి వారి అభిప్రాయాలను తెలియజేయాలని ఆయన కోరారు.ఈ ఆలయానికి ఈ దేవాలయానికి ఉన్న వ్యత్యాసం ఏమిటి మఠము పీఠము అనే వ్యత్యాసము తెలియకుండానే మీరు మాట్లాడుతున్నారే తప్ప కందిమల్లాయపల్లె పుర సంస్థానం అనేది ఒక మఠము అనే తేడా తెలియకుండా మాట్లాడడం అవివేకమన్నారు. గోవిందస్వామి వ్యాకరణం చదువుకున్నాడు,సంస్కృతము చదువుకున్నాడు అనేది ఎంతో గర్వకారణం అని అది ఆయనకు ఎప్పటికైనా ఉపయోగపడుతుందని, అంత మాత్రము చేత బాలుడైన కంచి కామకోటి పీఠంలో ఇలా జరిగింది,శృంగేరి మఠంలో ఇలా జరిగింది లేదా శంకరాచార్య పరంపరలో ఎన్నో వ్యత్యాసాలు కలిగి ఉంటుందని ఆయన ఉద్ఘాటించారు.ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ శ్రీనివాసులు చారి మాట్లాడిన మాటలపై మేము ఖండిస్తున్నామని అలాగే మా మనోభావాలు దెబ్బతిన్నాయని ఈ విషయంలో జోక్యం చేసుకునే దానికి మీరు ఎవరని ఆయన ఖండించారు. సనాతన ధర్మమని మీరు మాట్లాడుతున్నారని మరి అవన్నీ పరిగణలోకి తీసుకుంటే ఇక్కడ ఇక్కడి ఆచార వ్యవహారాలు మీరేమైనా తెలుసుకొని మాట్లాడారా అని ఆయన ప్రశ్నించారు.గురుదేవుల సన్నిధానంలోకి మేము వచ్చి ఇక్కడి భక్తుల మనోభావాలు తెలుసుకొని గత నాలుగు సంవత్సరాలుగా ను%శీ%చి ప్రభుత్వం, వ్యవస్థలు,దేవాదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించిన వ్యవస్థలన్నీటితో కూడా సంఘటితమై పనిచేస్తూ భవిష్యత్ పీఠాధిపతి కై ఎంతో కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.ఇంకొక విషయం ఏమిటంటే మారుతి మహాలక్ష్మి గారు కోర్టు మెట్లక్కడం వల్లనే ఫిట్ పర్సన్ ను ప్రభుత్వం ఇక్కడికి వేయడం జరిగిందని ఆయన అన్నారు.మారుతీ మహాలక్ష్మమ్మ గారు ఐదు సార్లు కోర్టుకు వెళ్లారు అన్నది అబద్ధమని కేవలం తమ కుమారుని మఠాధిపతిగా చేసుకోవడానికి నాలుగు సార్లు కోర్టు మెట్లు ఎక్కిందని,ఒక్కసారి మాత్రం ఫిట్ పర్సన్ పై కోర్టుకెళ్లారని ఆయన అన్నారు.కార్యక్రమంలో ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి,తిప్పన మాధవ నాయుడు,బోలా శ్రీనివాసులు,ఇటుకల రవికుమార్,అంబిశెట్టి వెంకటసుబ్బయ్య, ఇటుకల ఈశ్వరయ్య,ఇటుకల ఓబులేసు, భాష,ఆకుల కొండయ్య,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆహార ఉత్పత్తులలో ఆధునిక మార్గాలను అన్వేషించాలి

### వరల్డ్ ఫుడ్ డే కార్యక్రమంలో వైవియు వి.సి. ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్



**పెండ్లిమర్రి వై.వి.యూ, మేజర్‌న్యూస్:** ఆహార ఉత్పత్తులలో ఆధునిక మార్గాలను అన్వేషించాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఆకాంక్షించారు.విశ్వవిద్యాలయంలోని ఫుడ్ టెక్నాలజీ శాఖ విభాగాధిపతి ప్రొఫెసర్ రియాజున్నీసా ఆధ్వర్యంలో “ వరల్డ్ ఫుడ్‌డే” ఉత్సవాలను గురువారం సైన్స్ బ్లాక్‌లోని సెమినార్ హాల్లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ ఆహార పదార్థాల వృధాను పూర్తిగా అరికట్టాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఆహార భద్రత పట్ల ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. న్యూ బెర్గ్ ఆనంద్ అకాడమీ ఆఫ్ లేబరేటరీ మెడిసిన్ ప్రైవేట్ లిమిటెడ్ డీన్ ప్రొఫెసర్ కేఎస్ చిదంబర మూర్తి మాట్లాడుతూ ప్రాథమిక ఆహార అవసరాలు, సరైన పోషకాహారముతో మెడికల్‌ను దూరంగా ఉంచడం, ఆహార దినోత్సవం సందర్భంగా యువత లక్ష్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రిజిస్ట్రార్ ప్రొ. పి.పద్మ, స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ ప్రొ. ఎ.జి. దాము సైన్స్, టెక్నాలజీ, ఆహార స్థిరత్వం గురించి మాట్లాడారు. ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి ప్రొ. కె. రియాజున్నీసా మాట్లాడుతూ సమతుల్య పోషకాహారం, స్థిరమైన ఆహార సాధన గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఫుడ్ టెక్నాలజీ శాఖ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సంప్రదాయ, పోషక ఆహారపు వంటకాలను ప్రదర్శించారు. ఆహార ప్రదర్శన, ఆహార వ్యర్థాన్ని తగ్గించే చైతన్య ర్యాలీ, సుస్థిర ఆహార అలవాట్లను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గార్మి పండుగ వేడుకలు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరుతో పాటు గుడిపాడు చిన్న సింగన పల్లె గ్రామాలలో గార్మి (జెండా) పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెండా పండుగను పురస్కరించుకుని గ్రామాలలో దర్గాను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. మధ్యాహ్నము గుడిపాడు, దువ్వూరు లలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చిన్న సింగన పల్లెలో రాత్రికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో రాత్రికి జెండా ను గ్రామాలలోని పురవీధులలో మేలతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. చిన్న సింగన పల్లెలో జెండాతోపాటు పెద్ద పీరయ్య పీరును గ్రామంలోని పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. జెండా పండుగ పురస్కరించు కొని ఆ గ్రామాలలోని మహిళలు దర్గా వద్దకు నైవేద్యం తీసుకెళ్లి భక్తులు మొక్కుబడులు చెల్లించుకున్నారు.

